క్లుప్తంగా

దాతలు ముందుకు రావాలి

వెంకటపాలెం(తాడికొండ): తుళ్లూరు మండలం వెంకటపాలెం గ్రామంలోని తిరుమల తిరుపతి దేవస్థానానికి వచ్చే భక్తులకు సౌకర్యాలు అందించేందుకు దాతలు ముందుకు రావాలని వైఎస్సార్‌సీపీ గుంటూరు జిల్లా అధ్యక్షులు డొక్కా మాణిక్య వరప్రసాద్ సూచించారు. శనివారం ఆయన ఆలయంలో పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ప్రసిద్ధి గాంచిన వెంకటపాలెం టీటీడీ ఆలయానికి పెరుగుతున్న తాకిడికి తగినట్టుగా సౌకర్యాలను కల్పించేందుకు దాతలు ముందుకొస్తే మరింత వసతులు భక్తులకు చేరువ చేయవచ్చన్నారు.

వాటర్ ట్యాంక్‌కు మరమ్మతులు

తాడేపల్లిరూరల్: మంగళగిరి తాడేపల్లి కార్పొరేషన్ పరిధిలోని వడ్డేశ్వరం ప్రభుత్వ పాఠశాల వద్ద ఉన్న వాటర్ ట్యాంక్‌కు శనివారం కార్పొరేషన్ ఆధ్వర్యంలో మరమ్మతులు చేపట్టారు. డీఈ కృష్ణారెడ్డి మాట్లాడుతూ 20 సంవత్సరాల కిందట నిర్మించిన ఈ వాటర్ ట్యాంకర్ ద్వారా వడ్డేశ్వరంలోని రాధారంగానగర్, యాదవ కాలనీలకు తాగునీటిని అందిస్తున్నామని తెలిపారు. ట్యాంక్‌కు లీక్‌లు ఏర్పడడం, చుట్టూ ఏర్పాటుచేసిన కాంక్రీట్ దిమ్మలు పెచ్చులు ఊడి స్టీల్ రాడ్‌లు బయటకు రావడంతో తాత్కాలికంగా తాగునీటి సరఫరాను నిలిపివేసి రూ.50 వేల వ్యయంతో మరమ్మతులు నిర్వహిస్తున్నామని, మరో రెండు మూడు రోజుల్లో తాగునీటిని పునరుద్ధరించనున్నట్లు ఆయన తెలిపారు.

నేడు ఓటర్ల జాబితా పరిశీలన

తాడేపల్లిరూరల్: తాడేపల్లి రూరల్, పట్టణ పరిధిలో ప్రతి బూత్‌లోనూ ఆదివారం ఓటర్ల జాబితా పరిశీలన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ మర్రెడ్డి నాగిరెడ్డి శనివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఆదివారం 90 శాతం మంది నివాసాల్లోనే ఉంటారని, ప్రతి బూత్‌లోనూ బూత్‌లెవల్ సిబ్బంది ప్రతి ఇంటికి తిరిగి వారికి ఇచ్చిన ఓటరు జాబితాను పరిశీలిస్తారని, ఓటర్లందరూ వారికి సహకరించి జాబితాలో ఏమైనా అక్షర దోషాలు ఉన్నా, ఇంకేమైనా ఇతర అంశాలు ఉన్నా బూత్ లెవల్ సిబ్బందికి తెలియజేస్తే వారు వాటిని పరిశీలిస్తారని తెలిపారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఓటు నమోదు చేయనున్నట్లు తెలిపారు.

శరవేగంగా ఆలయ విమాన గోపుర మరమ్మతులు

ఫిరంగిపురం: మండలంలోని అమీనాబాద్ గ్రామంలోని మూలాంకురేశ్వరి దేవాలయ మరమ్మతు పనులు వేగంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ అర్చకులు అయ్యన్నశాస్త్రి, ఆలయ కమిటీ సభ్యులు శనివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. కొండవీటి రెడ్డిరాజుల కాలం నాటి పురాతన ఆలయం కావడంతో విమాన గోపురం, గోడలు మరమ్మతులకు గురయ్యాయని, రాష్ట్ర దేవదాయ ధర్మదాయ శాఖ, దాతల సహకారంతో ఆలయంలోని గోడలకు సున్నం, రంగులు తొలగిస్తున్నారని చెప్పారు. దానితోపాటు విమాన గోపురానికి మరమ్మతులు, గోపురంపై బొమ్మలు ఏర్పాటు, ఆలయం చుట్టూ ఫ్లోరింగ్ పనులు జరుగుతున్నాయన్నారు. మరో నెలరోజులపాటు పనులు నిర్వహించనున్నట్లు వారు తెలిపారు.

బాధితులకు ఎమ్మెల్యే ఆర్థిక సాయం

తాడేపల్లిరూరల్: నగర పాలక పరిధిలోని వడ్డేశ్వరం గ్రామానికి చెందిన పలువురు అనారోగ్యంతో బాధపడుతుండగా వైద్య ఖర్చుల నిమిత్తం ఒక్కొక్కరికి రూ.10వేలు చొప్పున ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి(ఆర్కే) ఆర్థిక సాయం ప్రకటించారు. ఆ మొత్తాన్ని బాధితులు వడ్డేశ్వరం యేసు, ఎస్‌కె మౌలాలి, గంపెన శివనాగేశ్వరి, గుడిసె దానమ్మలకు వైఎస్సార్‌సీపీ బీసీ సెల్ జిల్లా నాయకులు కత్తిక రాఘవరావు శనివారం అందజేశారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు కత్తిక మల్లికార్జునరావు, గొడవర్తి శ్రీనవాసరావు, వడ్డేశ్వర లక్ష్మణ్, వడ్డేశ్వరం చంద్రరావు, షేక్ మీరాసా, వడ్డేశ్వరం నాగరాజు, షేక్ బాబు, వడ్డేశ్వరం బాబూరావు, కృపాకర్, కరుణాకర్ పాల్, గుడిసె రాజు, సందీప్, వడ్డేశ్వరం రవి, షేక్ బాజీ తదితరులు పాల్గొన్నారు.

మద్యం మత్తులో యువకుడి మృతి



తాడేపల్లిరూరల్: తాడేపల్లి పట్టణ పరిధిలోని క్రిస్టియన్‌పేటలో నివాసముండే ఓ యువకుడు మద్యం మత్తులో రైల్వే ట్రాక్ మీదకు వచ్చి మృతి చెందిన సంఘటన శనివారం చోటుచేసుకుంది. సేకరించిన వివరాల ప్రకారం గుంటూరుకు చెందిన గాబేలు, మరియమ్మల కుమారుడైన పెద్దపూడి రాకేష్(24) తల్లిదండ్రులు ఇద్దరూ చనిపోవడంతో తాడేపల్లి పట్టణ పరిధిలోని క్రిస్టియన్ పేటలో మేనత్త అయిన ఏసమ్మ ఇంట్లో నివాసముంటున్నాడు. ఫుల్‌గా మద్యం తాగిన రాకేష్ నేను చనిపోతానని చెప్పి ఇంట్లో నుంచి బయటకు వచ్చి తాడేపల్లి కృష్ణాకెనాల్ జంక్షన్ పరిధిలోని బకింగ్‌హామ్ కెనాల్ వద్ద పాసింజర్ రైలుకు ఎదురుగా నిలబడ్డాడు. చుట్టుపక్కల వారు కేకలు వేస్తున్నా పట్టించుకోలేదు. రైలు వచ్చి గుద్దడంతో ఎగిరి ట్రాక్ పక్కన పడి మృతి చెందినట్లు స్థానికులు చెబుతున్నారు. ఈ సంఘటనపై తెనాలి రైల్వే పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మువ్వన్నెల జెండా రెపరెపలాడాలి

- ఎమ్మెల్యే ఆర్కే, ఎమ్మెల్సీ మురుగుడు
- 100 అడుగుల జెండా ప్రాంగణం పరిశీలన



నేతన్న విగ్రహం, జాతీయ జెండా ఏర్పాటు పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే ఆర్కే, ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు

మంగళగిరి: స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఈనెల 15వ తేదీన మువ్వన్నెల జెండాను ప్రతి ఇంటిపై ఎగురవేసి దేశభక్తిని ఇనుమడింపజేయాలని ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి (ఆర్కే) కోరారు. నగరంలోని ఎన్నారై జంక్షన్‌లో ఏర్పాటు చేయనున్న 100 అడుగుల జాతీయ జెండా ప్రాంగణాన్ని శనివారం ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు, వైఎస్సార్ సీపీ జిల్లా చేనేత విభాగం అధ్యక్షుడు మునగాల మల్లేశ్వరరావులతో కలసి పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. మంగళగిరి–తాడేపల్లి నగర ముఖద్వారమైన ఎన్నారై జంక్షన్‌లో ఏర్పాటు చేయనున్న 100 అడుగుల జెండా నిత్యం రెపరెపలాడుతూ నగరానికి వచ్చే ప్రజల్లో దేశభక్తి పెంపొందించేలా ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.

నేతన్న విగ్రహం ఏర్పాటు చారిత్రాత్మకం

మంగళగిరి ముఖద్వారంలో నేతన్న విగ్రహం ఏర్పాటు చేయడం చారిత్రాత్మకమని ఎమ్మెల్యే ఆర్కే అన్నారు. నేతన్న విగ్రహం ఏర్పాటు పనులను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ చేనేతకు ప్రసిద్ధి గాంచిన మంగళగిరిలో ఆ వృత్తిపై ఆధారపడి జీవిస్తున్న వారికి మరింత మెరుగైన ఉపాధి కల్పించేందుకు మగ్గం షెడ్లతోపాటు చేనేత భవన నిర్మాణం చేపట్టామన్నారు. కార్యక్రమంలో నగర పాలక సంస్థ డీఈ కృష్ణారెడ్డి, ఆర్‌అండ్‌బీ డీఈ చిన్నయ్య, ఏఈ మధు తదితరులు పాల్గొన్నారు.

రోడ్ల నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలి

నగరంలో జరుగుతున్న రోడ్ల నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించడంతోపాటు పనులు వేగవంతం చేసి సత్వరమే పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే ఆర్కే అధికారులకు సూచించారు. నగరంలోని ఏపీఎస్పీ బెటాలియన్ సమీపంలోని శ్రీనివాసకాలనీలో చేపట్టిన భారతరత్న సర్దార్ వల్లభాయ్ పటేల్ రహదారి, ఆర్చి నిర్మాణ పనులను పరిశీలించారు. ఈనెల 15వ తేదీ నాటికి రోడ్డు ప్రారంభోత్సవానికి ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. ఏపీఎస్పీ బెటాలియన్ పేరుతో ఐలాండ్ నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. రోడ్డు డివైడర్ మధ్య ఆహ్లాదాన్ని కలిగించేలా అందమైన మొక్కలు నాటడం జరుగుతుందన్నారు.

బాధితుడికి రూ.10వేల ఆర్థిక సహాయం...

నగర పరిధిలోని పెదవడ్లపూడికి చెందిన రాగోలు సాయి అనారోగ్యంతో బాధపడుతున్నాడని తెలుసుకున్న ఎమ్మెల్యే ఆర్కే శనివారం రూ.10వేల ఆర్థిక సహాయాన్ని స్థానిక పార్టీ నాయకుల చేతుల మీదుగా అందజేశారు. ఆత్మకూరులో ఇరువురి చిరు వ్యాపారులకు బల్ల బండ్లు అందజేశారు. స్థానిక గంధపు సత్యం, గద్దం ప్రసాద్‌లకు రిక్షా బండ్లను అందజేశారు.

అమరవీరుల త్యాగం మరువ రానిది



నా భూమి-నా దేశం కార్యక్రమంలో పాల్గొన్న జెడ్పీటీసీ సభ్యుడు సిద్ధయ్య ఎంపీపీ స్వప్న

మేడికొండూరు: అమరవీరుల త్యాగం మరువ రానిదని జెడ్పీటీసీ సభ్యుడు కందుల సిద్ధయ్య, ఎంపీపీ మన్నవ స్వప్న అన్నారు మేడికొండూరు మండలం డోకిపర్రులో జరిగిన నా భూమి..నా దేశం కార్యక్రమంలో పాల్గొని అమరవీరులకు నివాళులర్పించారు. జాతీయ జెండాను ఆవిష్కరించి మొక్కలు నాటి ప్రతిజ్ఞ చేశారు. దేశం కోసం ఎంతో మంది తమ ప్రాణాలను తృణప్రాయంగా అర్పించారని చెప్పారు. ఆ ఫలితంగానే మనం స్వేచ్ఛగా జీవించగలుగుతున్నామన్నారు. వారిని ఆదర్శంగా తీసుకుని మనం నడవాలన్నారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచి కె.సామ్రాజ్యం, ఎంపీటీసీ సభ్యురాలు నోసిన రామకోటమ్మ, ఎంపీడీఓ ప్రభాకరరావు, ఏపీవో కిరణ్మయి, పంచాయతీ కార్యదర్శి బి.రమేష్, కె.కోటేశ్వరరావు, ఉడతా ప్రభాకరరావు, ఉడతా శ్రీనివాసరావు, నోసిన కోటి, సచివాలయ సిబ్బంది, డ్వాక్రా యానిమేటర్లు, అంగన్‌వాడీ కార్యకర్తలు, వలంటీర్లు పాల్గొన్నారు.

ఘనంగా ఎంపీ అయోధ్యరామిరెడ్డి జన్మదిన వేడుకలు

తాడికొండ: రాజ్యసభ సభ్యుడు ఆళ్ల అయోధ్యరామిరెడ్డి జన్మదిన వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. వైఎస్సార్ సీపీ నాయకులు శృంగార పాటి సందీప్ ఆధ్వర్యంలో కేక్ కత్తిరించి సంబరాలు నిర్వహించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఫిరంగిపురం: మండల పరిషత్ కార్యాలయంలోని ఎంపీపీ చాంబర్‌లో శనివారం రాజ్యసభ సభ్యుడు ఆళ్ల అయోధ్యరామిరెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎంపీపీ షేక్ షహేలానర్గీస్ కేక్ కట్‌చేశారు. కార్యక్రమంలో జేసీఎస్ కన్వీనర్ పి.మరియబాబు, చిట్టా బాపూజీరెడ్డి, షేక్ సలీం, కె.అప్పిరెడ్డి, ఎంపీటీసీ సభ్యులు టి.లక్ష్మయ్య, ఐ.సీతారామిరెడ్డి, ఖాసిం షాహిద్, ఏ.అనూరాధ, ఎస్.నాగరాజు, జి.చౌడయ్య, కె.బ్రహ్మారెడ్డి, శ్రీనివాసరెడ్డి, రామారావు, కృష్ణారెడ్డి, భాస్కరరెడ్డి, సుభానీ, వాసు, ఎస్.రాయప్ప, శౌరిరాయలు, చంటి, శివకుమారరెడ్డి పాల్గొన్నారు.

జీజీహెచ్‌లో పండ్లు పంపిణీ

గుంటూరు మెడికల్: ఎంపీ ఆళ్ల అయోధ్య రామిరెడ్డి పుట్టిన రోజు సందర్భంగా శనివారం గుంటూరు జీజీహెచ్‌లో రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ తూర్పు నియోజకవర్గ మహిళా నేత నూరి ఫాతిమా, బూసిరెడ్డి మల్లేశ్వరరెడ్డి, కార్పొరేటర్లు కామిరెడ్డి రంగారెడ్డి, ఆర్ అజయ్, కృష్ణ బలిజ కార్పొరేషన్ చైర్మన్ కోలా భవాని తదితరులు పాల్గొన్నారు. చిన్న పిల్లల వార్డులో నీటి సమస్యకు ఒక దాత ముందుకు వచ్చి పరిష్కారం చేశారని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఏకుల కిరణ్ కుమా ర్ అన్నారు. శనివారం ఆస్పత్రిలో హెడ్ నర్సుగా ప ని చేస్తున్న యస్. మల్లేశ్వరి కుటుంబ సభ్యుల సహకారంతో వాటర్ మోటార్‌ను డాక్టర్ కిరణ్‌కుమార్‌కు అందజేశారు. సివిల్ సర్జన్ ఆర్ ఎంఓ డాక్టర్ బత్తుల వెంకట సతీష్ కుమార్, నర్సింగ్ సూపరింటెండెంట్ ఆశా సజని, బయో మెడికల్ ఇంజినీరు చంద్రశేఖర్ పాల్గొన్నారు.

విద్యుత్ లైన్ల మార్పిడికి ప్రతిపాదనలు సిద్ధం చేయండి

ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి(ఆర్కే)



ఇళ్ల మధ్యలో ఉన్న విద్యుత్ స్తంభాల మ్యాప్‌ను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే ఆర్కే

తాడేపల్లిరూరల్: నివాసాల మధ్య నుంచి వెళుతున్న 11కేవీ విద్యుత్ లైన్లు మార్చేందుకు అన్ని రకాల ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి(ఆర్కే)అన్నారు. ఉన్నతాధికారుల నుంచి ఈనెల 20వ తేదీలోపు అనుమతి తీసుకువస్తామని, 11 కె.వి. విద్యుత్ వైర్లను ఎటునుంచి పంపించాలో స్థానిక విద్యుత్ అధికారులు పరిశీలించాలని ఎమ్మెల్యే సూచించారు. మంగళగిరి–తాడేపల్లి నగర పాలక సంస్థ పరిధిలోని ఉండవల్లి కరకట్ట నుంచి అయ్యప్పస్వామి దేవస్థానం వరకు నివాసాల మధ్య 11 కె.వి విద్యుత్ లైన్లు వేశారు. లైన్లు మార్చాలని స్థానికులు ప్రజాప్రతినిధుల చుట్టూ తిరిగి అలసిపోయారు. చివరకు ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. దీంతో ఆయన విద్యుత్ శాఖ ఎస్ఈ విజయ్‌కుమార్‌తో కలసి శనివారం ఆ ప్రాంతానికి వెళ్లి పరిశీలించారు. సొంత స్థలాల్లో విద్యుత్ స్తంభాలు ఉండడం, ఆ స్తంభాలకు 11 కె.వి విద్యుత్ వైర్లు ఉండడం చూసి ఇన్నేళ్లుగా ఎలా నివాసమున్నారని ఎమ్మెల్యే స్థానికులను ప్రశ్నించారు. అదే ప్రాంతంలో కొన్ని విద్యుత్ స్తంభాలు పక్కకి ఒరిగి న్నట్లు స్థానికులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావడంతో సోమవారం నాటికి తనకు ఫొటోలు పంపించాలని ఆయన విద్యుత్ శాఖ అధికారులకు సూచించారు. ఉండవల్లి యూటికె లిఫ్ట్ ఇరిగేషన్ పనులు పరిశీలించి త్వరితగతిన పనులు పూర్తిచేసి రైతులకు సాగునీరు అందించాలని, రైతుల భాగస్వామ్యంతో విద్యుత్ మోటార్లకు మరమ్మతులు చేయించాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ తాడేపల్లి పట్టణ అధ్యక్షులు బుర్రముక్కు వేణుగోపాల స్వామిరెడ్డి, తోక సత్యనారాయణ, గంగాద్రి, ఏడుకొండలు, బుర్రముక్కు భాస్కరరెడ్డి, కళ్లం సాంబిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

‘సఫాయి’ సమస్యలు పరిష్కరించండి

అదనపు కమిషనర్ పెద్ది రోజా ఆదేశం



అధికారులతో మాట్లాడుతున్న అదనపు కమిషనర్ పెద్ది రోజా

నెహ్రూనగర్: నగరపాలక సంస్థ పరిధిలోని సఫాయి కార్మికుల సమస్యల పరిష్కారానికి అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ పెద్ది రోజా ఆదేశించారు. శనివారం కమిషనర్ కీర్తి చేకూరి ఆదేశాల మేరకు నగరపాలక సంస్థ కౌన్సిల్ సమావేశ మందిరంలో ప్రజారోగ్య, ఇంజినీరింగ్ అధికారులతో నగరపాలక సంస్థ పరిధిలోని సఫాయి కార్మికుల సమస్యలపై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నగర ప్రజల ఆరోగ్యం కోసం నిరంతరం పాటుపడే సఫాయి కార్మికుల సమస్యల పట్ల అధికారులు వేగంగా స్పందించాలన్నారు. ఇటీవల సఫాయి కార్మికులకు నేషనల్ సఫాయి కర్మచారీస్ ఫైనాన్స్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ద్వారా సబ్సిడీపై నాలా క్లీనింగ్ యంత్రాలు, స్వీపింగ్ యంత్రాలు అందించడం జరిగిందన్నారు. సదరు కార్మికులకు సేఫ్టీ కిట్స్ సకాలంలో అందించాలని, క్షేత్ర స్థాయిలో కార్మికులు తమ సమస్యలపై అందించే అర్జీలు, ఫిర్యాదులు పరిష్కారానికి ప్రజారోగ్య విభాగంలో ప్రత్యేక సిబ్బందిని కేటాయించాలని ఎంహెచ్‌ఓని ఆదేశించారు. సమావేశంలో డిప్యూటీ కమిషనర్లు బి.శ్రీనివాసరావు, సిహెచ్.శ్రీనివాస్, డి.రవీంద్ర, ఎంహెచ్‌ఓ డాక్టర్ భాను ప్రకాష్, ఈఈలు సుందరరామిరెడ్డి, కొండారెడ్డి, ఎస్ఎస్ ఆనందకుమార్, రాంబాబు, సోమ శేఖర్, ఆయూబ్ ఖాన్ పాల్గొన్నారు.

విజిలెన్స్ సీఐగా బాధ్యతలు చేపట్టిన శ్రీనివాసులురెడ్డి

నగరంపాలెం: గుంటూరు రీజనల్ విజిలెన్స్/ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగపు సీఐగా శీలం శ్రీనివాసులురెడ్డి నియమితులయ్యారు. శుక్రవారం గుంటూరు కలెక్టరేట్ ఆవరణలోని విజిలెన్స్ కార్యాలయంలో ఆయన సీఐగా బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఎస్పీ ఈశ్వరరావుని మర్యాదపూర్వకంగా కలిశారు. గతంలో ఆయన సీబీడీ, ఎస్‌బీ, కొత్తపేట పీఎస్ సీఐగా విధులు నిర్వహించారు.

విధుల నుంచి సచివాలయ ఉద్యోగి తొలగింపు

నగరంపాలెం: స్పెషల్ సమ్మరి రివిజన్ (ఎస్ఎస్ఆర్–2024)లో భాగంగా గతనెల 21న ప్రారంభమైన డోర్ టు డోర్ పరిశీలనకు గ్రామ సచివాలయం/బూత్ స్థాయి అధికారి (పీఎస్ నం.8) పెదకాకాని వెనిగండ్ల–2 వెల్ఫేర్ అసిస్టెంట్ కె.వి.కృష్ణారెడ్డికి కేటాయించిన బీఎల్ఓ విధులకు హాజరుకాలేదు. ఎన్నికల సంఘం ఆదేశాలు ఉల్లంఘిస్తూ, ఔత్సాహిక ఓటర్లకు సరైన సమాచారం అందించకుండా నిర్లక్ష్యం వహించడంతో సూపర్‌వైజర్, సహాయ ఎలెక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారి (ఏఈఆర్‌ఓ), ఎలెక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారి(ఈఆర్‌ఓ)లు పలు మా ర్లు హెచ్చరించారు. అయినప్పటికీ ఓటర్ల జాబితా విధులకు హాజరవ్వకుండా జిల్లా యంత్రాంగానికి అసౌకర్యం కలిగించడంతో విధుల నుంచి సస్పెండ్ చేస్తున్నట్లు కలెక్టర్ కార్యాలయం నుంచి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

సమస్యలు పరిష్కరించాలి

గుంటూరు ఎడ్యుకేషన్: ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్సీ కేఎస్ లక్ష్మణరావు పేర్కొన్నారు. ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య (ఫ్యాప్టో) ఆధ్వర్యంలో శనివారం జిల్లా కలెక్టరేట్ ఎదుట 12 గంటల నిరసన దీక్ష చేపట్టారు. దీక్షా శిబిరాన్ని సందర్శించిన ఎమ్మెల్సీ లక్ష్మణరావు మాట్లాడుతూ బదిలీలు, ఉద్యోగోన్నతులు పొందిన ఉపాధ్యాయులకు వేతనాలు చెల్లించాలని తెలిపారు. ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం ఫ్యాప్టో అనేక కార్యక్రమాలు చేసినా ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం తగదన్నారు. ఏపీఎన్జీవో గుంటూరు జిల్లా అధ్యక్షుడు ఘంటసాల శ్రీనివాసరావు మాట్లాడుతూ ఉద్యోగుల పోరాటాలకు ఉపాధ్యాయ ఉద్యమం దిక్సూచీ వంటిదన్నారు. రాష్ట్ర మాజీ జేఏసీ చైర్మన్ సీహెచ్ జోసఫ్ సుధీర్‌బాబు మాట్లాడుతూ పాత పెన్షన్ విధానం మినహా మరే ఇతర పెన్షన్ విధానాన్ని అంగీకరించేది లేదన్నారు. ఉపాధ్యాయ ప్రగతి సంపాదకుడు ఏపీ రామారావు మాట్లాడుతూ ఉద్యమాల ద్వారా హక్కులు సాధించగలమని తెలిపారు.

ఉపకార వేతనాలకు దరఖాస్తులు ఆహ్వానం

పాత గుంటూరు: బ్రాహ్మణ సేవా సమితి ఆధ్వర్యంలో 2023–24 సంవత్సరం ఇంటర్ ఆపైన గుంటూరులో చదువుతున్న ప్రతిభావంతులైన పేద బ్రాహ్మణ విద్యార్థిని, విద్యార్థులకు ఉపకార వేతనాలు అందచేయనున్నట్లు ఉపకార వేతనాల కమిటీ చైర్మన్ జీ.వీ.ఎల్.ఎన్. సంజీవరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. బ్రాడీపేట 1/13లోని బ్రాహ్మణ సేవా సమితి కార్యాలయంలో దరఖాస్తులను పొందాలని తెలిపారు. పూర్తి చేసిన దరఖాస్తులను ఈనెల 19వ తేదీ లోపు అందచేయాలని పేర్కొన్నారు. ఇతర వివరాలకు 9441655888 నంబరుకు సంప్రదించాలని తెలిపారు.

ప్రైవేటు ఉపాధ్యాయులు, అధ్యాపకులకు గురు పురస్కారాలు

గుంటూరు ఎడ్యుకేషన్: ఆంధ్రప్రదేశ్ ప్రైవేటు టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 5వ తేదీన ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ప్రైవేటు ఉపాధ్యాయులు, అధ్యాపకులకు గురు పురస్కారాలు ప్రదానం చేయనున్నట్లు సంఘ వ్యవస్థాపక అధ్యక్షుడు రామనాథం అనిల్‌కుమార్ శనివారం ఓప్రకటనలో తెలిపారు. ఇప్పటి వరకు 1,200 మంది ఉపాధ్యాయులు, అధ్యాపకులు వాట్సాప్ ద్వారా ప్రతిపాదనలు పంపగా, వారిలో 280 మందిని ఎంపిక చేసినట్లు పేర్కొన్నారు. గుంటూరు నగరంలో గుర్తింపు పొందిన ప్రైవేటు పాఠశాలల సంఘాలైన అపుస్మా, అప్సా, ఇండియన్ స్కూల్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్ నుంచి 120 మంది అధ్యాపక, ఉపాధ్యాయులను ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. ఈనెల 25లోపు ఆయా పాఠశాలలు, విద్యాసంస్థల యాజమాన్యాల ద్వారా ఉత్తమ గురువులను ఎంపిక చేసి, 83413 23345 నంబరుకు దరఖాస్తులు పంపాలని సూచించారు. ఉత్తమ గురువులను ఎంపిక చేసి, 400 మందికి వచ్చేనెల 3వ తేదీన రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సమక్షంలో పురస్కారాలను ప్రదానం చేస్తామన్నారు.

ఓటర్ల జాబితా పారదర్శకంగా రూపొందించాలి

నియోజకవర్గ ఈఆర్‌ఓ కె లలిత



మాట్లాడుతున్న ఈఆర్‌ఓ కె లలిత, వేదికపై ఏఈఆర్‌లు హేమమాలిని, జీవీ రామ్‌ప్రసాద్

మంగళగిరి: సార్వత్రిక ఎన్నికలు నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు ఖచ్చితత్వంతో కూడిన ఓటర్ల జాబితా ఎంతో కీలకమని, బీఎల్‌ఓలు పూర్తి పారదర్శకతతో జాబితా రూపొందించాలని నియోజకవర్గ ఈఆర్‌ఓ కె లలిత అన్నారు. మంగళగిరి–తాడేపల్లి నగర పాలక సంస్థ కార్యాలయంలోని సమావేశ మందిరంలో కార్పొరేషన్ పరిధిలోని అపార్ట్‌మెంట్‌ల అధ్యక్షులు, బీఎల్‌ఓలు, సూపర్‌వైజర్లతో ఆమె శనివారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈఆర్‌ఓ లలిత మాట్లాడుతూ అర్హులందరికీ ఓటు హక్కు కల్పించాల్సిన బాధ్యత బీఎల్‌ఓలపై ఉందన్నారు. బీఎల్‌ఓలు ఇంటింటా సర్వే ద్వారా ఓటర్ల జాబితా నిర్ధారించాలని, గరుడ (బీఎల్‌ఓ) యాప్‌లో వివరాల నమోదు సక్రమంగా జరిగేలా చూడాలన్నారు. పోలింగ్ స్టేషన్లను సందర్శించి అన్ని సౌకర్యాలు ఉన్నాయో లేదో చూసుకోవాలని, ఇంకా ఏమైనా సౌకర్యాలు అవసరమైతే సమకూర్చుకోవాలన్నారు. చనిపోయిన ఓటర్ల విషయంలో ఖచ్చితంగా మరణ ధ్రువీకరణ పత్రాన్ని పొంది, కుటుంబ సభ్యుల ద్వారా వాకబు చేసిన తరువాతే ఓటరు జాబితా నుంచి వివరాలను తొలగించాలన్నారు. అనాధలు, ఒంటరి కూలీ కోసం ఊరూరా తిరిగే వారి వివరాలు కూడా సేకరించి వారి స్థిర చిరునామా ఆధారంగా ఓటరుగా నమోదు చేయాలన్నారు. ఓటర్ల జాబితాలో పేర్లు లేని 18 సంవత్సరాలు నిండిన వారిని ఓటరుగా నమోదు చేయించాలన్నారు. బీఎల్‌ఓలు తప్పనిసరిగా ఫీల్డ్‌లో ఉండాలని, ప్రతిరోజూ ఓటర్ల సర్వేలో పాల్గొని ఎటువంటి అవకతవకలు లేకుండా సర్వే పూర్తి చేయాలని సూచించారు. ఇదే విధంగా అపార్ట్‌మెంట్ల అధ్యక్షులు ఓటర్ల జాబితా విషయంలో ఏవైనా సమస్యలు ఉన్నట్లు గుర్తిస్తే వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువస్తే తప్పనిసరిగా తగు పరిష్కార చర్యలు చేపడతామన్నారు. కార్యక్రమంలో అర్బన్ అసిస్టెంట్ ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ అధికారి కె హేమమాలిని, రూరల్ అసిస్టెంట్ ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ అధికారి జీవీ రామ్‌ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

బీటీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం



ముస్లిం ఖబర్‌స్థాన్‌లో సీసీ రోడ్డు నిర్మాణానికి కంకర దిగుమతి చేస్తున్న ట్రాక్టర్

మంగళగిరి: కార్పొరేషన్ పరిధిలోని యర్రబాలెం పారిశ్రామికవాడలోని శ్రీ కృష్ణానంద ఆశ్రమం వద్ద నుంచి రామాలయం సెంటర్ వరకు కార్పొరేషన్ నిధులు రూ.1.83 కోట్లతో నూతనంగా నిర్మించనున్న బీటీ రహదారి నిర్మాణ పనులు శనివారం ప్రారంభమయ్యాయి. ఇప్పటికే శ్రీకృష్ణానంద ఆశ్రమం వద్ద నుంచి స్పెన్సర్ సెంటర్‌లోని డిలైట్ డాబా హోటల్ వరకు సుమారు రూ.1.60 కోట్లతో సీసీ రహదారి విస్తరణ పనులు కొనసాగుతున్నాయి. త్వరలోనే బీటీ, సీసీ రహదారి నిర్మాణ పనులను పూర్తి చేయనున్నట్లు నగరపాలక సంస్థ అధికారులు తెలిపారు.

ముస్లిం ఖబర్‌స్థాన్‌లో సీసీ రోడ్ల నిర్మాణాలు

కార్పొరేషన్ పరిధిలోని యర్రబాలెం ముస్లిం ఖబర్‌స్థాన్ (శ్మశానవాటిక)లో అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణ పనులు శనివారం ప్రారంభమయ్యాయి. మృతదేహాలను మట్టి చేసేందుకు వర్షాకాలంలో ఇబ్బందులు పడకుండా ఖబర్‌స్థాన్‌లో మొత్తం మూడు సీసీ రహదారులు నిర్మిస్తున్నారు. ఖబర్‌స్థాన్‌లో సుమారు రూ.30లక్షల నిధులతో పలు అభివృద్ధి పనులు చేపట్టగా ఇప్పటికే మెరక పనులతోపాటు ప్రహరీ నిర్మాణ పనులు పూర్తయ్యాయి. త్వరలోనే ఖబర్‌స్థాన్‌లో హైమాస్ట్ విద్యుత్ లైట్లతోపాటు తాగునీటి వసతిని ఏర్పాటు చేయనున్నారు.

సెరిబ్రేషన్ -5 విజేత మంగళగిరి ఎయిమ్స్



ట్రోఫీ అందుకుని ఆనందం వ్యక్తం చేస్తున్న విద్యార్థులు

మంగళగిరి: నగరంలోని ఆల్‌ఇండియా ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (ఎయిమ్స్)లో మూడు రోజులుగా నిర్వహించిన అకడమిక్ ఫెస్ట్ సెరిబ్రేషన్ -5 కాలోక్వియం -2023లో మంగళగిరి ఎయిమ్స్ ప్రథమస్థానం సాధించినట్లు ఎయిమ్స్ డైరెక్టర్ డాక్టర్ ముఖేష్ త్రిపాఠి తెలిపారు. సెరిబ్రేషన్ -5లో శనివారం చివరి రోజు వివరాలు వెల్లడించారు. మంగళగిరి ఎయిమ్స్‌లో అనాటమీ, ఫిజియాలజీ, బయోకెమిస్ట్రీ విభాగాల ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు ప్రథమ సంవత్సరం ఎంబీబీఎస్ విద్యార్థుల కోసం జాతీయ స్థాయి సెమినార్ పోటీ సెరిబ్రేషన్-5 కాలోక్వియం -2023 నిర్వహించడం జరిగిందన్నారు. వేగంగా మారుతున్న వైద్య విద్య నమూనాల దృష్ట్యా మెడికల్ అధ్యాపకులకు మాత్రమే కాకుండా ప్రతి రంగంలోని విద్యార్థులకు సబ్జెక్టులపై నూతన విధానం తప్పనిసరి అన్నారు. జ్ఞానాన్ని నవీకరించడంలో అగ్రగామిగా ఉన్న మంగళగిరి ఎయిమ్స్ వివిధ అంశాల పట్ల పురోగతిపై అంతర్దృష్టి సాధించడం కోసం ప్రథమ సంవత్సరం ఎంబీబీఎస్ సెరిబ్రేషన్స్ - 5 కాలోక్వియం -2023 కోసం నిర్వహించడం జరిగిందన్నారు. దేశంలోని వివిధ వైద్య సంస్థలు, కళాశాలల నుంచి 300 మంది విద్యార్థులు పాల్గొని సెమినార్‌లో ఇచ్చిన అంశాలపై మోడల్ చార్ట్ ప్రజెంటేషన్ ప్రదర్శించడం జరిగిందన్నారు. వర్చువల్ అనాటమి ల్యాబ్, కార్డియో రెస్పిరేటరీ కాంప్రహెన్సన్ సిమ్యులేషన్ బేసిక్ లైఫ్ సపోర్ట్, ఆర్‌టీపీసీఆర్‌ల ద్వారా డీఎన్ఏ ఐసోలేషన్, ఎస్ఎన్‌పీ అనాలసిస్‌పై వర్క్‌షాప్‌లు నిర్వహించినట్లు తెలిపారు. ఈ పోటీల్లో ఎయిమ్స్ మంగళగిరి ట్రోఫీ విజేతగా నిలవగా ఎయిమ్స్ బీబీనగర్, ఎన్‌ఆర్ఐ మెడికల్ కళాశాలలకు ద్వితీయ ట్రోఫీ సాధించినట్లు తెలిపారు. ఈ పోటీలకు ముఖ్య అతిథిగా సిద్ధార్థ కళాశాల మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ దాసరి వెంకటేశ్వరరావు, గౌరవ అతిథిగా ఎన్ఐడీ డైరెక్టర్ డాక్టర్ శేఖర్ ముఖర్జీ, డీన్‌లు శ్రీమంతకుమార్ దాస్, డాక్టర్ దీప్తి వేపకొమ్మ, డాక్టర్ దేసు రామ్మోహన్, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ వినీత్ థామస్ అబ్రహాం, డిప్యూటీ డైరెక్టర్ కల్నల్ శశికాంత్ తుమ్మా, ఆర్గనైజింగ్ కమిటీ చైర్మన్‌గా అనాటమీ విభాగాధిపతి డాక్టర్ జాయ్ ఘోషల్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా డాక్టర్ దేశాయ్ విద్యా శ్రీపాథ్, బయోకెమిస్ట్రీ విభాగాధిపతి డాక్టర్ సతీష్ పి దీపాంకర్ పాల్గొన్నారు.

ఏఐఎస్‌ఎఫ్ 88వ ఆవిర్భావ దినోత్సవం



టీజేపీఎస్ కళాశాల ఎదుట ఏఐఎస్‌ఎఫ్ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న నాయకులు, విద్యార్థులు

గుంటూరు ఎడ్యుకేషన్: అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్‌ఎఫ్) 88వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శనివారం నగరంలోని టీజేపీఎస్, హిందూ, ఏసీ కళాశాలల ఎదుట ఏఐఎస్‌ఎఫ్ పతాకాన్ని ఆవిష్కరించారు. సంఘ రాష్ట్ర అధ్యక్షుడు జాన్సన్‌బాబు మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం పిడికిలి బిగించి, బ్రిటీష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా విద్యార్థులను ఏకతాటిపైకి తెచ్చి 1396 ఆగస్టు 12న లక్నోలోని బెనిరస్ విశ్వవిద్యాలయంలో ఏఐఎస్‌ఎఫ్ ఆవిర్భవించినట్లు తెలిపారు. 87 ఏళ్లుగా అనేక విద్యార్థి ఉద్యమాలను నిర్వహించిందని పేర్కొన్నారు. కేంద్రం తెచ్చిన జాతీయ నూతన విద్యా విధానంతో పేద, బడుగు, బలహీన వర్గాలు విద్యకు దూరమవుతున్నారని విమర్శించారు. విద్యార్థుల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వాలు విఫలమవుతున్నాయని ఆరోపించారు. కార్యక్రమంలో ఏఐఎస్‌ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బందెల నాసర్ జీ, నగర అధ, కార్యదర్శులు జ్ఞానదీప్, యశ్వంత్, డేవిడ్, గౌతమ్, నితిన్, కిరణ్, బన్నీ, విజయ్‌సాయి, వంశీ, విద్యార్థులు పాల్గొన్నారు.

దూషించిన వ్యక్తిపై కేసు

గుంటూరుఈస్ట్: భూమి కాపలాదారుడిని యజమాని కులం పేరుతో దూషించిన ఘటనపై పట్టాభిపురం పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసుల వివరాలు.. గుజ్జగుండ్లకు చెందిన నాగమల్లేశ్వరరావుకి పలకలూరు రోడ్డులో 2.5 ఏకరాల భూమి ఉంది. 1993 నుంచి లక్ష్మయ్య ఆ భూమిలో ఇల్లు నిర్మించుకుని కాపలాదారుడిగా ఉంటున్నాడు. జూలై 16వ తేదీ నాగ మల్లేశ్వరరావు భూ వివాదం నేపథ్యంలో లక్ష్మయ్యను కు లం పేరుతో దూషించాడు. లక్ష్మయ్య ఫిర్యాదుతో పోలీసులు శనివారం కేసు దర్యాప్తు చేస్తున్నారు.